This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | Code No. 51/S/O/T

Set A

# TELUGU

## (తెలుగు)

## (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

**సూచనలు :**

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై ఉన్న పుటల సంఖ్యతో సరి పోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు ప్రతి దానికి **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **51/S/O/T** సమాధాన పత్రం మీద రాయాలి.



www.cbseportal.com
Download From: http://cbseportal.com

# TELUGU

## (తెలుగు)

## (205)

సమయం : 3 గంటలు ] [ గరిష్ఠ మార్కులు : 100

**గమనిక :**

1. **అన్ని** ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు :వీటి జవాబులు మీ సమాధాన పత్రంలో రాయాలి **10x1=10**

1. సౌపర్ణోపాఖ్యానం ఏ గ్రంథంలోనిది ?

   (A) భాగవతం (B) భారతం

   (C) రామాయణం (D) ఇవేవీ కావు

2. ఎన్నికల భాగోతంలోని రాజరత్నం లాంటి వారు :

   (A) మితవాదులు (B) అమితవాదులు

   (C) అవకాశవాదులు (D) హితవాదులు

3. మన రాజ్యాంగంలో పర్యావరణ పరిరక్షణకు ఉద్దేశింపబడిన అధికరణం ఏది ?

   (A) 50 - D (B) 48 - D

   (C) 51 - A (D) 49 - A

4. భాస్కర శతకం రచించిన కవి ?

   (A) మంచన (B) వేమన

   (C) పోతన (D) మారద వెంకయ్య



www.cbseportal.com

Download From: http://cbseportal.com

5. దినమణి అనే పదానికి అర్థం ఏది :

(A) చంద్రుడు
(B) రవి
(C) మెరుపు
(D) అప్సర

6. రాత వల్ల భాషకు సమకూరేది ?

(A) స్థిరత్వం
(B) అందం
(C) బలం
(D) క్రమం

7. ఆంధ్ర విశ్వవిద్యాలయం దాశరథికి ఇచ్చిన బిరుదు ఏది ?

(A) కవిబ్రహ్మ
(B) సాహిత్య చక్రవర్తి
(C) కళాప్రపూర్ణ
(D) కవికోకిల

8. అరవిందుడు ఒక :

(A) కవి
(B) తత్వవేత్త
(C) విప్లవవీరుడు
(D) సంస్కర్త

9. ప్రథమాంధ్ర కవయిత్రిగాపేరుగన్న వారెవరు ?

(A) మొల్ల
(B) రామభద్రాంబ
(C) తిమ్మక్క
(D) సుభద్ర

10. కృష్ణుడి చదువుకోసం శతపోరినది ఎవరు ?

(A) అమ్మ
(B) అమ్మమ్మ
(C) నాన్న
(D) అన్నయ్య

11. నీవేమైనా చేయగలవు పాఠం అందించే సందేశం ఏది? 5

**లేదా**

యోగి పుంగవుడు శిష్యులకు చేసిన ఉపదేశం ఏమి ?



Download From: http://cbseportal.com

12. దాశరథి అందించిన సందేశం. 5

**లేదా**

నృత్యకళను గురించి వ్రాయుము.

13. సీతా స్వయంవర ఘట్టం తెల్పండి. 4

**లేదా**

శాస్త్రదృష్టి ఎలా పెంపొందించవచ్చు.

14. తాళ్లపాక తిమ్మక్క రచన గురించి రాయండి. 4

**లేదా**

**సుపర్ణుని** మాతృభక్తిని వివరించండి.

15. గ్రామీణ క్రీడల నెలా ప్రోత్సహించాలి ? 4

**లేదా**

జలకాలుష్య నివారణ చర్యలేవి.

16. కింది వాటల్లో **ఆరింటికి** జవాబులు రాయండి 6x3=18

(అ) గురజాడ చాటిన దేశభక్తి

(ఆ) మాతృభాసపై మమకారం

(ఇ) పార్వతిని అలంకరించిన విధానం

(ఈ) దుర్గాబాయి సామాజిక సేవా కార్యక్రమాలు ఏవి ?

(ఉ) తుల్యభాగా జననం తెల్పండి

(ఊ) భిన్నత్వంలో ఏకత్వం ఎలా సాధిస్తావు ?

(ఎ) గిరిజనుల వేషభాషలు

(ఏ) సమాచార రంగంలో టి.వి పాత్ర

(ఐ) జాషువా దృష్టిలో బాపూజీ

(ఒ) విజయనగర జన జీవనం



www.cbseportal.com

Download From: http://cbseportal.com

17. క్రింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థం, తాత్పర్యం రాయండి 5

(A) భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్
భూషితకేశపాశ మృదుపుష్పసుగంధ జలాభిషేకముల్
భూషలుగావు పూరుషుని భూషితుజేయు బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్

**లేదా**

(B) నిన్నున్ మెచ్చురు నీతిపాఠ మహిమ న్నీతోడై దైత్యార్భకుల్
గన్నారన్నియు జెప్ప నేర్తురు గదా ! గ్రంథార్థముల్ దక్షులై
యున్నా ! యెన్నడు నీవు నీతిమతివౌదంచున్ మహావాంఛతో
నున్నాడన్నను గన్న తండ్రి భవదీయోత్కర్షముంజూపవే !

18. నిడదవోలు నుంచి చెన్నపట్నం ప్రయాణం పార్వతీశం ఎలా చేశాడు ? 5

**లేదా**

చెన్నపట్నంలో పార్వతీశం కొన్న వస్తువుల వివరాలు తెల్పండి.

19. చెన్నపట్నం సత్రంలో పార్వతీశం గురించి రాయండి. 4

**లేదా**

పార్వతీశం తన తండ్రికి రాసిన జాబు సారాంశం ఏది ?

20. కింది వాటిల్లో రెంటికి జవాబులు రాయండి 2x3=6

(అ) పార్వతీశం నవలా రచయిత

(ఆ) పార్వతీశం బాల్యం

(ఇ) పారతీశం కొలంబో ప్రయాణం



Download From: http://cbseportal.com
www.cbseportal.com

21. కింది వాటిల్లో ఒకదాన్ని గురించి రాయండి. 3

(అ) వ్యవసాయాభివృద్ధి ప్రణాళిక

(ఆ) గ్రామాభివృద్ధిని కోరుతూ అధికారికి లేఖ

(ఇ) నీవు చూచిన కొత్త ప్రదేశం గురించి మిత్రునికి లేఖ

22. (A) కింది పద్యానికి భావం రాయండి 3

పుత్రోత్సాహము తండ్రికి
బుత్రుడుజన్మించినపుడె పుట్టదు జనులా
పుత్రుని కనుగొని పొగడగ
బుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ !

లేదా

(B) కింది వచనం చదివి దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయండి:

చిత్రలేఖనం ఒక దృశ్యకళ. ఇవి రేఖా చిత్రాలు, వర్ణచిత్రాలు అని రెండు రకాలు. వస్తు సమగ్ర స్వరూపం వర్ణ చిత్రాల్లో కనిపిస్తుంది. గుహల గోడల మీద కూడా చిత్రించారు. వీటిని కుడ్య చిత్రాలంటారు. పాఠశాలల్లో చిత్రలేఖనంలో పోటీ పెడ్తారు. మనరాష్ట్రంలో లేపాక్షి చిత్రాలు ప్రసిద్ధి. చిత్రకళ సృజనాత్మకతకు అద్దం పడుతుంది.

**ప్రశ్నలు :**

(1) చిత్రలేఖనం ఎటువంటి కళ

(2) వర్ణచిత్రాల్లో ఏం కనిపిస్తుంది ?

(3) సృజనాత్మకతకు అద్దం పట్టేవి ఏవి ?

23. కింది రెండు పలుకుబళ్లకు అర్థాలు వ్రాసి, సొంతవాక్యాల్లో రాయండి : 2x2=4

(A) (అ) దీపం పెట్టు (ఆ) కాకతాళీయం

(ఇ) మొకరిల్లు (ఈ) స్వస్తిచెప్పు

లేదా

(B) (అ) మహా ప్రాణాక్షరాలు (ఆ) ఆగమం

(ఇ) అవ్యయం (ఈ) స్వార్థం



Download From: http://cbseportal.com

24. లాటానుప్రాస లేక ఉపమాలంకారాన్ని వివరించండి. 2

25. తేటగీతి పద్యలక్షణాలను రాయండి. 3

**లేదా**

'చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా' పై పాదంలో గణాలు గుర్తించి అది ఏ పద్యపాదమో, యతి ప్రాసలు గుర్తించండి

26. కింది వాటల్లో రెండు సమాసాలు వివరించండి : 2

(అ) పెద్దవాన (ఆ) కోటితమ్ములు

(ఇ) యంత్రభాష (ఈ) దేవదానవులు

27. కిందివాటిల్లో రెంటికి సంధికార్యాలు తెల్పండి : 2

(అ) మునీంద్రుడు (ఆ) చిమ్మచీకటి

(ఇ) ఇట్లనె (ఈ) స్వస్తి

**లేదా**

పింగళి వెంకయ్య జాతీయ పతాక రూపకర్త. ఆయన గొప్ప దేశభక్తుడు. ఆయన దేశసేవ చేశాడు.

పై వాక్యాల్లోని భాషాభాగాలను గుర్తించండి.

28. క్రింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి : 1

(అ) జానకి (ఆ) నందనుడు (ఇ) ఉరగము (ఈ) అంబుధి

29. కింది పదాలకు ప్రకృతి– వికృతులు రాయండి : 2

(అ) సిరి (ఆ) పర్వం (ఇ) వంశం (ఈ) సత్తి



Download From: http://cbseportal.com

**30.** (A) కిందివాటిల్లో **రెంటికి** నానార్థాలు రాయండి : 2

(అ) కోటి (ఆ) కరం (ఇ) గురవు (ఈ) మిత్రుడు

**లేదా**

(B) కిందివాటిల్లో **రెంటికి** పర్యాయ పదాలు రాయండి :

(అ) భాస్కరుడు (ఆ) దళం (ఇ) సొంపు (ఈ) కూర్మి

**31.** మీ పాఠ్యాంశాలు ఆధారంగా కింది ఖాళీలు పూరించండి : 3

(అ) శాస్త్ర దృష్టి __________ లాగా విశాలమైనది కాదు.

(ఆ) వాల్మీకి, ఏకలవ్యుడు, శబరి __________ గిరిజనులు

(ఇ) కళయనగా __________.

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, అర్థాలు రాయండి : 3

(అ) హేమము (ఆ) అచ్చెరువు

(ఇ) మృగము (ఈ) క్షితిజము

(ఉ) ఉదకము (ఊ) ఖండము

- o O o -

www.cbseportal.com



Download From: http://cbseportal.com